RNI - APTEL/2013/48347 Postal Reg.No.:VSP-196/2013-2015

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్

EDITOR
S. NAGESWARAO (Jeevan)
+91-9396235152.

Beside Latha Hospital, C/o. Heaven Way Bible House, Old Gajuwaka, Visakhapatnam-530026, A.P., INDIA. Email : rcf2011mnm@gmail.com

RCF
పాఠకులకు, స్నేహితులకు, ప్రకటనదారులకు, శ్రేయోభిలాషులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

Published from VISAKHAPATNAM | సంపుటి:3 సంచిక:08 | ఎడిటర్ : ఎస్. నాగేశ్వరరావు(జీవన్) | 2015 ఆగష్టు | పేజీలు : 8 ₹ : 10/-

## ఎంతటి వారైనా చేరాల్సిందే!!!

ఎక్కడికి? చదవండి మీకే తెలుస్తుంది.

**ఇండియా న్యూస్‌లింక్ :-** భారతరత్న అబ్దుల్ కలామ్ గారి మరణం భారత దేశాన్ని బాధపెట్టింది. అయితే ఆయన బ్రతికిన 84 సంవత్సరాలు తన కోసం కాక ప్రజల కోసం బ్రతికి ఎన్నో చెప్పుకోదగిన కార్యక్రమాలు చేపట్టి అనేకుల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచారు. ఆయన తనదైన శైలిలో చరిత్రలో ఒక గొప్ప చరిత్రకారునిగా గొప్ప ఖ్యాతిని సంపాదించుకున్నారు. ఆయన పార్థివాన్ని(శవాన్ని) రంగ రంగ వైభవముగా సైనిక లాంఛనాలతో ఘనముగా అంతిమ క్రియలు ముగించారు. ఇంతకి ఆయన ఆత్మ ఎక్కడికి చేరింది అనే ఆలోచన గలిగితే! మానవుడై పుట్టిన ప్రతివాడు గిట్టక తప్పదు. వాడు పేదవాడైనా, ధనవంతుడైనా, ఎంతటివాడైనా సరే, అంటే చనిపోక తప్పదు.

- మిగతాది 3వ పేజీలో...



Avul Pakir Jainulabdeen
ABDUL KALAM
BORN : Oct 15, 1931 DIED : July 27, 2015

## నిన్ను ఒక్కసారి పరీక్షించుకో!

- "నేను చెయ్యబోను" అనేది బికారితనం.
- "నేను చెయ్యలేను" అనేది నిరుత్సాహపు గుణం.
- "నాకు తెలియుదు" అనేది సోమరితనం.
- "నేను చేయవలసియున్నది" అనేది మేలుకొనడం.
- "నేను ప్రయత్నిస్తాను" సాధించుటకు ప్రయత్నించే గుణం.
- "నేను చేయగలను" అనేది తనపై తనకున్న నమ్మకం.
- "నేను చేస్తాను"అనేది కార్యసాధన.
- "నేను చేసాను" అని చెప్పేవాడే విజయాన్ని సొంతంచేసుకున్న విజయసారధి.

హలో! నీవు ఏ గుణాన్ని కలిగి ఉన్నావు?

ఈ నెల పుట్టినరోజు, పెండ్లిరోజు జరుపుకుంటున్న వారికి

**ఈ నెల వాగ్దానం**

"నీ దేవుడైన యెహోవా సమస్త జనములకంటే నిన్ను హెచ్చించును."
- ద్వితీ॥ 28 : 1

**ఈ పత్రికా పరిచర్య అభివృద్ధికై మీ అనుదిన ప్రార్థనలో దయతో జ్ఞాపకముచేసుకొనండి.**
ఈ పత్రిక కావలసిన వారు మీరు పొందుకునే విధానముకొరకు పూర్తి వివరాలు **"6వ పేజీ"** నందు చూడగలరు.




మా పరిచర్యలు

- Jesus Comfort Home
- Bethel Church
- Real Christian Family
- 24hrs. Prayer Network
- T.V.Ministry
- Bible House

మా పరిచర్యల పూర్తి వివరాలు ఇక ఆన్‌లైన్‌లో చూడవచ్చు.

Our Website Address : www.jchometrust.com

## లోపలి పేజీల్లో...

ఆ పాపే... కారణం
ఆ కుటుంబ పరిస్థితుల విడుదలకు - 2లో

నాకే... ఎందుకిలా!.. జరుగుతుంది? 3 లో...

ప్రార్థించి ఫలించిన తల్లులు -4లో

వారిలాగే నేను ఉంటే! తప్పేంటి? -5లో

వచ్చేసంచికలో...
భలే అత్తగారు బంగారు కోడలు....

## J.C.HOME ద్వారా వికలాంగులకు ఆశ్రయము







**విశాఖ, న్యూస్‌లింక్ :-** ఈ ప్రక్క ఫొటోలో కనిపిస్తున్న ఈ ముగ్గురు ఒకే తల్లికి పుట్టిన బిడ్డల్లాగా, సొంత అక్కచెల్లెల్లాగా కనిపిస్తున్నారు గదా! అలా అనుకుంటే పొరబడుతున్నట్లే. అదేమిటి అనుకుంటున్నారా? అయితే చదవండి మీకే తెలుస్తుంది. వీరు ముగ్గురు 3 ప్రాంతాలకు చెందినవారు, ముగ్గురు వేర్వేరు తల్లులకు పుట్టినవారు. వారి తల్లిదండ్రుల అసమర్థత వలన వారిని పెంచే స్తోమత లేక వారిని రోడ్లపై విడిచిపెట్టేసారు. అయితే హైదరాబాదులో ఒక ఆశ్రమంలో వీరు ముగ్గురు కలిసారు. కొంతకాలం అక్కడే కాలం గడిపి అనివార్య కారణాల వలన మరల రోడ్ల పాలైయ్యారు. వేరే దిక్కు లేక రైల్వే ప్లాట్‌ఫామ్‌కు అంకితమైయ్యారు. ఆపై మెల్లగా రైలెక్కి విశాఖపట్నం చేరుకున్నారు. వీరి స్థితి ఏమంటే, (1)ఒకామెకు రెండు కాళ్ళు పనిచేయవు (2)ఇంకొక ఆమెకు కాళ్ళు అవిటి నడువలేదు (3)మరొకామెకు వినబడదు అలాగే మాటలు కూడా రావు(వెఱ్ఱిది). ఈ పరిస్థితుల్లో ఉన్న వీరికి వేరే పోషణ మార్గం లేదని తెలుసుకొన్న బేతేల్ చర్చ్ సంఘకాపరి జీవన్ మరియు విశ్వాసులు వారికి కావలసిన ఏర్పాట్లన్నిటిని చేసి వారికి అండగా నిలబడ్డారు. కొంతకాలం తరువాత అనగా ఇప్పుడు జె.సి.హోమ్ వారు వీరిని దత్తత తీసుకొని వీరికి కావలసిన సహాయమును అందించుటకు ముందడుగు వేసారు. కావున మీరును ప్రార్థించండి, ఈ వికలాంగులకు సహకరించాలని ఆశ మీ హృదయములో కలిగితే మీరు కూడా సహాయపడవచ్చు.

**వివరాలకు : 9542786220, 7842207418.**

ఏ హృదయాల్లో ప్రార్థన ఉంటుందో అక్కడే ఉజ్జీవ జ్వాలలు ప్రజ్వరిల్లుతాయి.

క్రీస్తు యొద్ద నుండి గొప్ప కార్యములు ఎదురుచూడు; ఆయన కొరకు గొప్ప కార్యములు చేయ ప్రయత్నించు. - విలియం కేరీ





# ఆ పాపే... కారణం

ఆ కుటుంబ సమస్యల విడుదలకు...

హాయ్ పిల్లలూ! బాగున్నారా? బాగున్నారనేది మా విశ్వాసం. ఎందుకంటే మీ కోసం ప్రార్థిస్తున్నాము కనుక మరి మీరు కూడా మా కోసం పరిచర్య కోసం ప్రార్థన చేస్తున్నారా? ఇప్పటి వరకు చేయకపోతే ఈ రోజు నుంచి మీ పర్సనల్ ప్రేయర్‌లో అలాగే మీ కుటుంబ ప్రార్థనలో మరువకుండా ప్రార్థన చేయండి ప్లీజ్. చేస్తారు కదా? థాంక్యూ.

పిల్లలు మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను. నిజము చెప్పండి.

**మీ ఇంట్లో కుటుంబ ప్రార్థన జరుగుతుందా?**

జరుగుతుంది అనేది మీ జవాబు అయితే మీకు 100కి 100 మార్కులు వేసేసుకొండి. జరగడం లేదు అనేది మీ జవాబు అయితే బాధపడకండి. బాధపడడం కన్నా ఈ రోజు నుంచే మీ ఇంటిలో అది కూడా నీ ద్వారా కుటుంబ ప్రార్థన ప్రారంభించడం మంచిది కదా?.

నేనా అని ఆశ్చర్యపోవద్దు. నువ్వే, అదెలా అంటే! ఒక కుటుంబములో నానమ్మ, తాతయ్య, అత్తయ్యలు, మావయ్యలు, డాడి, మమ్మి, అక్క, అందరూ కలిసి ఉంటున్నారట. వాళ్ళ ఇంట్లో ఎప్పుడు గొడవలు, అప్పుల సమస్య, అనారోగ్యాలు, అవమానాలు, ఇలా మనశ్శాంతి లేక ఒకరిమీద ఒకరు కోపపడి పోతూ, చిరాకు కల్గి ఇక ఈ ఇంటిలో ఉండ కూడదు అన్నంత ఘోరముగా మారింది పరిస్థితి. కారణమేమిటంటే ఆ ఇంట్లో కుటంబ ప్రార్థన లేదంట. అయితే ఒకరోజు ఆ పాప మన పత్రికలాంటి పత్రికలో ఈ సమస్యలన్నిటి నుండి విడుదల పొందాలంటే **"కుటుంబ ప్రార్థన"** తోనే సాధ్యం అని చదివిందట. వెంటనే ఆ రోజు రాత్రే వాళ్ళ ఇంటి హాల్ అంతా శుభ్రముగా తుడిచి, చాపలు వేసిందట. ఒక్కొక్కరి బైబిలు, పాటలు పుస్తకములు తెచ్చి ఆ హాల్‌లో పెట్టిందట. అది చూసిన వారంతా ఆశ్చర్యపోయి మాకు లేని బుద్ధి దీని ద్వారా దేవుడు మాకు నేర్పిస్తున్నారు అనుకొని, ప్రభువు దగ్గర క్షమాపణ అడిగి అందరూ కలిసి కుటుంబ ప్రార్థన మొదలుపెట్టారట. మీకు తెలుసా ఆ కుటుంబ ప్రార్థనలో ఎంత మహా శక్తి ఉందో? కొన్ని రోజులలో ఆ కుటుంబ సమస్యలు, అప్పుల సమస్యలు, గొడవలు, చిరాకులు ఇక అన్ని పటాపంచలైపోయి కుటుంబమంతా కలిసి ఎంతో ప్రశాంతముగా ప్రభువును స్తుతించడం మొదలుపెట్టారట.

**అప్పుడు ఏమైందో తెలుసా?**

ఆ ఇంట్లో వాళ్ళందరు కలిసి పాపకి కావలసిన బోలెడు బొమ్మలు, బట్టలు, గిఫ్ట్‌లు, చాక్లెట్లు, బిస్కెట్లు ఇంకా ఎన్నో వెరైటీలు వద్దన్నా ఇచ్చారట.

పిల్లలు గమనించారా! కుటుంబ ప్రార్థన లో ఎంత మేలు ఉందో? (1) వాళ్ళ సమస్యలన్నిటి నుండి విడుదల పొందారు. (2) దాని ద్వారా పాపకు కావలసినవన్ని పొందుకుంది.

మరి మీ ఇంట్లో ఎప్పుడు ప్రారంభిస్తారు. ఆలోచించవద్దు ఈలోగా అపవాది వచ్చేస్తాడు. ఈ రోజు నుంచే ప్రారంభించండి. మీ కుటుంబాన్ని ప్రశాంతముగా జీవింపచేయండి. ఆపై మీకు కావలసినవన్ని కొట్టేయండి. ఒకే ఆల్ ది బెస్ట్. గాడ్ బ్లెస్ యువర్ ప్లాన్ & ఫ్యామిలి ప్రేయర్. పిల్లలూ! మరచిపోకుండా **నెహెమ్యా 1:4-11** చదవండి.

- మీ జీవన్న

## యూదుల క్యాలెండర్ – జూలై

పదిహేడవ దినము - సీనాయి పర్వతమువద్ద మోషే దేవుని శాసనములు గల రెండు పలకలను పగులగొట్టిన జ్ఞాపకార్థముగా ఉపవాస దినము. నిర్గమ॥ 32:19; మరియు క్రీ॥శ॥ 70వ సం॥లో తీతు యెరూషలేము పట్టణమును స్వాధీనపరచుకొనినందున ఉపవాస దినము.

JULY = తమ్ముజ్ (Tammuz)

## యూదుల క్యాలెండర్ – ఆగష్టు

AUGUST = అబ్ (Ab)

అ. మొదటి దినము - అహరోను మృతినొందినందున ఉపవాస దినము. - సంఖ్యా॥ 20:28

ఆ. తొమ్మిదవ దినము - కాదేషు - బర్నేయ విషాదమువలన ఉపవాస దినము.- సంఖ్యా॥ 14:29-31

రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి
త్వరలో... టి.వి. వర్తమానములు
2011 సం॥లో "రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" అనే నెలవారీ వార్తాపత్రిక అనే పేరుతో పుట్టి నాటి నుంచి నేటి వరకు వేల కుటుంబాలకు ఆశీర్వాదకరముగా, పలు రాష్ట్రాలకు పరుగులు తీసి, ప్రభువును ఘనపరచే విధముగా సేవకులకు పురిగొల్పుగా, యవ్వనస్తులను మండించేదిగా, చిన్నపిల్లలను ప్రభువు పాదాల చెంతకు చేర్చేదిగా ఉంటూ ప్రపంచములో జరుగుచున్న వార్తావిశేషాలను ఎప్పటికప్పుడు క్రైస్తవులకు, క్రైస్తవేత్తరులకు చేరవేస్తున్న ఒక మంచి క్రైస్తవ పత్రికగా పేరు నొందిన పత్రికే మన "రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి", అయితే ప్రభువు మహాకృపనుబట్టి అదే శైలిలో మన దేశములో క్రైస్తవులు క్రైస్తవేత్తరులుగా నున్న లక్షలాది మందికి రక్షణాశీర్వాదకరముగా త్వరలో మీ ముందుకు 'టి.వి.ఛానల్స్' ద్వారా మన ఎడిటర్ గారి వర్తమానములు స్వయాన కళ్ళతో చూసే, చెవులతో వినే సదావకాశము. దయతో మీ అనుదిన ప్రార్థనల్లో జ్ఞాపకము చేసుకొని, మీ ప్రార్థనా సహకారాన్ని అందించండి.
పాస్టర్. జీవన్ - ఎడిటర్
మరిన్ని వివరములకు : బేతేల్ చర్చ్, రాజీవ్ కాలనీ, చర్చ్ రోడ్, మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, విశాఖ-11.
Cell : 9396235152, 9542786220

"నీ సంపాదన అంతయు ఇచ్చి బుద్ధి సంపాదించుకొనుము. దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును" - సామెతలు 4:7,8
సరిక్రొత్త స్టాకు మీ కోసం
హెవెన్ వే బైబిల్ హౌస్
HEAVEN WAY BIBLE HOUSE
✤ బైబిల్స్ ✤ కీ చైన్స్ ✤ లాకెట్స్ ✤ స్టిక్కర్స్ ✤ లామినేషన్స్
✤ కంజర్స్ ✤ కాంగోస్ ✤ గిఫ్ట్ ఆర్టికల్స్ ✤ ప్రేయర్ ఆయిల్
✤ గ్లాస్, లైటింగ్, రేడియమ్ ఐటమ్స్ ద్రాక్షారసము, బ్రెడ్, గ్లాసులు, ట్రే లభించును
ప్రముఖ క్రైస్తవ సింగర్స్, సి.డి.లు, డి.వి.డి.లు, వి.సి.డి.లు, సినిమాలు, సాక్ష్యములు, చిన్నపిల్లల యాక్షన్ సాంగ్స్, ప్రముఖ రచయితల వ్రాసిన, పిల్లలకు, యౌవ్వనులకు, కుటుంబాలకు, సేవకులకు మరియు సంఘములు విశ్వాసములో బలపడుటకు ఆత్మీయ అభివృద్ధి చెందుటకు అవసరమైన పుస్తకములు,వస్తువులు లభించును.

సువార్తికులకు, సేవకులకు
మన్నికైన మెగా సౌండ్ సిస్టమ్
ఒక సారి చార్జింగ్ పెడితే 7గం॥లు పనిచేసే మెగా సౌండ్ సిస్టమ్.
ఒక్కసారి కొంటే చాలు జీవితాంతం వాడుకోవచ్చు



ఒక కార్డ్ లెస్ మైక్ ఉచితం
దీని ప్రత్యేకతలు
- మెమోరీ కార్డ్ & పెన్ డ్రైవ్ తో పాటలు, వాక్యం వినవచ్చు.
- యల్.ఈ.డి. ల్యాంప్ వాడుకోవచ్చు.
- 1 కార్డ్ లెస్ మైక్, 2 వైర్ మైక్స్ వాడుకోవచ్చు.
- లాప్ టాప్ ఇన్‌పుట్.
సెల్ : 9542786220, 7842207418

వివాహ రిజిస్టర్లల కొరకు ప్రత్యేకముగా...
మీకు కావలసినవి రొటీన్‌గా కాక
సరిక్రొత్త మోడల్స్ మీకోసం
☞ ప్రకటనల పుస్తకము ☞ వివాహ రిజిస్టర్స్
☞ వివాహ సర్టిఫికెట్లు మరియు బాప్తిస్మము సర్టిఫికెట్లు తెలుగు / ఇంగ్లీష్
లతా హాస్పటల్ ప్రక్కన, హెవెన్ రోడ్, పాతగాజువాక, విశాఖ-26
వివరాలకు : 9542786220, 8978943534.

నా తల్లి వంటి తల్లి ప్రతివానికుండినయెడల చెరసాలలు(జైలు) ఉండవలసిన అవసరం లేకపోయేది

- డి.ఎల్.మూడీ



# ఎడిటో 'రియల్'

## నాకే... ఎందుకిలా! జరుగుతుంది?...

**ప్ర**భువునందు ప్రియులైన **ఆర్.సి.ఎఫ్** పాఠక కుటుంబాలకు కృపామయుడైన క్రీస్తు నామములో వందనములతో వ్రాయునది...

గత మాసమంతా మనలందరిని కాచి కాపాడి మరొక నూతన మాసములోనికి నడిపించిన దేవ దేవునికి కృతజ్ఞతలతో వ్రాయునది ఏమనగా!

ప్రియ పాఠకా! కుటుంబికులారా ఎలా ఉన్నారు? ప్రభువు కృపను బట్టి కుటుంబ సభ్యులంతా మంచిగానే ఉన్నారనేది మా విశ్వాసం. అందును బట్టి దేవునికి స్తోత్రం.

**"నాకే(మాకే) ఎందుకిలాగు జరుగుతుంది"**

చాలా సార్లు మన జీవితములో ఎదరవుతున్న కష్టాలు, నష్టాలు, వేధనలు, బాధలు ఇంకా పలు భయంకరమైన ప్రతికూల పరిస్థితులు ఎదురవుచున్నప్పుడు సహజముగా నాకే ఎందుకిలా జరుగుతుంది? లేదా ''మాకే ఎందుకిలా జరుగుతుంది'' అని ప్రశ్నించు కొంటూ, నిందించుకోవటం సహజం. ఈ విషయం నీకే ఎందుకిలా జరుగుతుందో చదువు తెలుస్తుంది.

ఆషే వింబుల్డన్ అనే వ్యక్తి టెన్నిస్ ఆటగాడు. టెన్నిస్ ఆటలో అతడు ప్రపంచములో నెంబర్ వన్. అతనికి మించిన రారాజు మరొకడు లేడు. అయితే దురదృష్టవశాత్తు అతనికి క్యాన్సర్ వ్యాధి సోకింది. ఈ విషయం తెలుసుకున్న అతని అభిమాన ప్రపంచం కృంగిపోయింది. అతని వీరాభిమాని ఒకామె తట్టుకోలేక, దుఃఖం ఆపుకోలేక "నీకే...నీకే ఆ వ్యాధి ఎందుకు" దేవుడు ఇవ్వాలి అని ఏడుస్తూ అడిగింది.

అప్పుడు ఆషే ఈ విధంగా అన్నాడు. ఈ ప్రపంచంలో 5 కోట్ల టెన్నిస్ ఆటగాళ్ళు వున్నారు. అందులో 5 లక్షల మంది ప్రొఫెషనల్స్. వారిలో 5వేల మంది గ్రాండ్‌స్లామ్‌కు చేరుకుంటారు. అందులో 50 మంది వింబుల్డన్‌కి, నలుగురు సెమి ఫైనల్స్‌కి, వారిలో ఇద్దరు ఫైనల్స్‌కి వస్తారు. వారిద్దరిలో ఒక్కడే అనగా నేనే గెలిచి వేలమంది ప్రేక్షకులు వీక్షిస్తుండగా కప్పుని గాలిలో పైకెత్తినప్పుడు "దేవుడా... నాకే... ఎందుకు ఇచ్చావు?" అని నేను దేవున్ని అడుగలేదు. అన్నాడట. దీని ద్వారా నీవు ఏమి తెలుసుకున్నావు?

ప్రియ పాఠకా గమనించు. ఆయన మేలు చేయుటకేనా కీడు చేయుటకు కాడా?

"లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి; నేను లోకమును జయించియున్నాను" **- యోహాను 16:33.**

"దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము." **- రోమా 8:28.**

ఇప్పుడైనా అర్థమైందా నీకే ఎందుకు జరుగుతుందో? దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు గనుక నిన్ను పరీక్షించి, మెరుగుపరచి నిన్ను మెండైన ఆశీర్వాదములతో నింపాలని ఆశతో నీకే ఆ పరీక్ష పెట్టాడు. ఇకనైనా అవిశ్వాసాన్ని విడిచి విశ్వాసముతో ముందుకు సాగు. అప్పుడు చూస్తావు నిజమైన ఆశీర్వాదం.

జీవన్

# ఎంతటి వారైనా చేరాల్సిందే!!!

ఎక్కడికి? చదవండి మీకే తెలుస్తుంది.

**మొదటి పేజి తరువాయి....**

మనిషి చచ్చిపోయాక ఏమవుతాడు? మనిషి చనిపోయాక చచ్చి/పోయాడు/చచ్చిపోయింది అంటారు. చచ్చిపోయేది, చచ్చిపోయింది ఏమిటంటే మనిషిలో దేవుడు పెట్టిన జీవాత్మ. జీవాత్మ అంటే ఏమిటంటే భూమిమీద సమస్తాన్ని దేవుడు నోటి మాటతో కలుగజేస్తే మానవుడిని మాత్రం తన స్వహస్తాలతో తయారుచేసాడు. "దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" - ఆది॥ 2:7.

అలా మానవుడు మొదటి మనిషి "ఆదాము"గా ఆయెను. నరునిలో దేవుడు పెట్టిన ఆత్మ మనిషి చచ్చిపోయాక మరల దేవుని యొద్దకు వెళ్ళిపోతుంటే ఆపై ఒక దినాన తీర్పు జరుగుతుంది. ఆ తీర్పులో ఎవరైతే యేసుక్రీస్తు సర్వమానవాళి కొరకు జన్మించారని, 39 కొరడా దెబ్బలతో శరీరమంతా గాయపరచబడి మరణించి సమాధి చేయబడి, సమాధిని గెలిచి, మరణపు ముళ్ళును విరిచి, మృత్యుంజయుడై తిరిగి లేచారని నమ్మి ఆయనయందు విశ్వసించి బాప్తిస్మం తీసుకుంటారో వారే దేవుని యొద్దకు అనగా (స్వర్గం) పరలోక రాజ్యములోనికి ప్రవేశించి ప్రభువుతో కలిసి యుగయుగాలు ఆనందమయంతో జీవిస్తారు. పైన చెప్పినట్లు ఎవరైతే ఆయనను అనగా యేసుక్రీస్తును స్వంతరక్షకునిగా అంగీకరించరో వారందరు అనగా నీవైనా, నేనైనా లేదా ఇంకా ఎంత గొప్ప ధనికులైనా, రాజ్యాలును ఏలిన రాజులైనా, అధికారులైనా సరే నిత్యం యుగయుగాలు భగభగ మండే నరకములో కాలాల్సిందే. అచ్చట అగ్ని ఆరదు, పురుగు చావదు. అంత ఘోరమైన నరకములో యుగయుగాలు ఆ మంటల్లో కాలడం కంటే ఆ నరకాన్ని తప్పించుకొని, పరలోకములోనికి చేరి ప్రభువుతో కలిసి ఆనందించడం మేలు కదా.

**ఇంకా ఆ ప్రభువును గూర్చి పూర్తిగా తెలుసుకొనగోరినట్లయితే ఎడిటర్ గారిని సంప్రదించగలరు. 9396235152.**


## తక్కువ ధరలో సువార్త పత్రికలు

**"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి." - మార్కు 16:15.**

- సువార్త పత్రికలపై మీ సంఘ అడ్రసుతో అతి తక్కువ ధరకు ప్రింట్ చేసి ఇస్తాము.
- మీ చర్చి లేదా పరిచర్య అడ్రస్ స్టాంప్ వేసుకునే వెసులుబాటుతో 5 రకాల సువార్త పత్రికలు అందుబాటులో కలవు.

<u>గమనిక</u> : మీరు నిజముగా నశించిపోతున్న ఆత్మలపట్ల భారం కలిగి, సువార్త పత్రికలు కొనుక్కునే స్థోమత లేకపోతే మీకు పత్రికలు ఉచితముగా మా పరిచర్య ద్వారా పొందుకోవచ్చు.

వివరములకు :- **హెవెన్ వే బైబిల్ హౌస్** **9542786220**


## రిపోర్టర్

అనివార్య కారణాల వలన గత సంచిక కొందరికి పంపించలేకపోయినందులకు చింతిస్తున్నాము. ఇకపై అలా జరుగకుండునట్లు ప్రార్థించండి.

శ్రీకాకుళం జిల్లాలో లో గల దైవజనులు, నాయకులు, వ్యాపారవేత్తలు మరియు విశ్వాసులు "రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" అనే ఈ అధ్యాత్మిక మాస పత్రికను పొందుకొనుటకు, అలాగే ఈ పత్రిక నందు మీ యాడ్స్ ప్రచురించుటకు మరియు మీ ప్రాంతాలలో జరిగే న్యూస్ అందించుటకు శ్రీకాకుళం జిల్లా కొరకు ఏర్పాటు చేయబడ్డ **బ్రదర్. అరుణ కుమార్** గారిని సంప్రదించవచ్చు. సెల్ : **9966778500.**

# ఘనంగా జరిగిన J.C.HOME 5వ వార్షికోత్సవం



జె.సి.హోమ్ పిల్లలచే సన్మానించబడుతున్న తల్లి మేరీబా గారు




**విశాఖపట్నం, న్యూస్‌లింక్ :-** 2009 జూన్ 14న ప్రారంభించిన **JESUS COMFORT HOME** అనే అనాధ పిల్లల ఆశ్రమము యొక్క పరిచర్య 5 వసంతాలు ముగించుకొని 6వ వసంతంలోనికి అడుగుపెట్టింది. ఆ వార్షికోత్సవమును కృతజ్ఞతా కూడికగా ఏర్పాటు చేసి అందులో హోమ్ యాజమాన్యం, కొందరు స్పాన్సర్లు, అలాగే హోమ్ పిల్లలు కలిసి ప్రభువునకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించారు. ఈ పరిచర్య ఇంత ఘనముగా జరగడానికి గల కారణం కేవలం దేవుని కృప కొందరి పెద్దల ఆశీస్సులు, అని హోమ్ నిర్వాహకులు సాక్ష్యమిచ్చారు. ఈ పరిచర్య ఇంకను వందలాది మంది పిల్లలకు ఆశీర్వాదకరముగా ముందుకు సాగునట్లు ప్రార్థించమని కోరారు.

**నిజమైన అనాథపిల్లలను ఎప్పుడైనా చేర్చుకుంటాము.**




**జె.సి.హోమ్** అనే అనాధాశ్రమములో పోషించబడుచున్న దేవుని పిల్లలకు మీరు సంవత్సరములో **ఒక్క రోజు స్పాన్సర్ (365-1)** చేయవచ్చు. అది కూడా మీ పుట్టినరోజు, పెళ్ళిరోజు లేదా ఏ శుభ సందర్భానైన స్పాన్సర్ చేసి పిల్లల్ని ఆనందింపజేయవచ్చు. ఇప్పటికే మీలో కొంతమంది ఇలా చేస్తున్నారు - మీకిష్టమైతే ముందుగా డేట్ బుక్ చేసుకోగలరు. మీకు తెలిసిన వారికి తప్పక చెప్పండి. **"మేలు చేయుట నీ చేతనైనప్పుడు, దాని పొందదగినవారికి చేయకుండ వెనుక తియ్యకుము." - సామెతలు 3:27**

**ఈ మంచి పరిచర్యలో మీరును పాల్గొనదలిస్తే,**
ఈ నెంబర్లకు సంప్రదించండి : **9542786220, 7842207418**

**బీదలను కనికరించువాడు యెహోవాకు అప్పిచ్చువాడు వాని ఉపకారమునకు ఆయన ప్రత్యుపకారము చేయును. - సామె॥ 19:17**

# ప్రార్థించి ఫలించిన తల్లులు

ప్రభువు నందు ప్రియమైన "ఫ్యామిలి" సభ్యులకు క్రీస్తు ప్రేమతో వ్రాయునది ఏమనగా ప్రియ కుటుంబికులారా బాగున్నారా?

కుటుంబములో తల్లిపాత్ర ఎంతో శ్రేష్టమైనది, ఘనమైనది, విలువైనది, ప్రధానమైనది, బహు ప్రాముఖ్యమైనది. ఎందుకంటే ఒక చెట్టు అభివృద్ధికి, ఫలించుటకు తల్లి వేరు ఎంత ప్రాముఖ్యమో కుటుంబ అభివృద్ధికి, కుటుంబమంతా ఫలించుటకు కుటుంబములో తల్లి పాత్ర కూడా అంతే ప్రాముఖ్యమైనది.

**దానికి ఋజువుగా దేవుని కొరకు బహుబలముగా వాడబడి లక్షలాదిమందిని ప్రభువు కొరకు సంపాదించిన కొందరి దైవజనుల, సువార్తికుల తల్లుల ఘనమైన పాత్రయే ఈ సంచిక స్పెషల్.**

ఓ ప్రియ తల్లి నీ కుమారుడు / నీ కుమార్తె చెడిపోయినా, పాడైపోయినా, ఎంత దిగజారిపోయినా నీవు ఏమి చేయాలో చదువు.

1. **జాన్‌హస్ తల్లి** – జాన్‌హస్ యొక్క తల్లి మంచి దైవభక్తి కలిగిన ఉత్తమురాలు. ఆమె దేవుని యందు భయభక్తులు ఎలా కలిగియుండవలెనో తన కుమారునికి నేర్పిస్తూ, అతని కొరకు ప్రార్థించేది. అతని కొరకు అనేకసార్లు రోడ్డు మీదే మోకరించి ప్రార్థించేది. ఆమె ప్రార్థన వల్ల జాన్‌హస్ గొప్ప దైవజనుడుగాను, మత సంస్కర్తగాను జీవించి, చివరికి క్రీస్తు కొరకు హతసాక్షి ఆయెను.
2. **మేరీ స్లెస్సర్ తల్లి** – ఆఫ్రికా దేశానికి మిషనరీగా వెళ్ళిన మేరీ స్లెస్సర్ తల్లి గొప్ప దైవ భక్తురాలు, ప్రార్థనాపరురాలు. చిన్న వయస్సు నుండి తన బిడ్డకు ఆఫ్రికా దేశములో సువార్త అవసరతను గురించి వివరిస్తూ, యేసు కొరకు సాక్షిగా జీవించాలని బోధించినది. ఆలాగు తల్లి చేతుల్లో మిషనరీగా తీర్చిదిద్దబడ్డ మేరీ స్లెస్సర్ ఆఫ్రికా దేశానికి వెళ్ళి అనేక ఆత్మలను రక్షణలోనికి నడిపించింది.
3. **హడ్సన్ టేలర్ తల్లి** – హడ్సన్ టేలర్ తల్లి తన కుమారుడు చిన్నతనంలోనే రక్షించబడాలని ప్రార్థించేది. ఒకరోజు అలా దేవుని ఆత్మచే భారం కలిగి, మోకరించి ప్రార్థిస్తుండగా ఎనభైమైళ్ళ దూరంలో ఉన్న హడ్సన్ టేలర్; 'ఇది సమాప్తమాయెను' అన్న కరపత్రిక చదివి, తన పాపములు ఒప్పుకొని, యేసుక్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించెను. తరువాత చైనాకు మిషనరీగా వెళ్ళి అనేక ఆత్మలను రక్షణలోనికి నడిపించినారు.
4. **జాన్ వెస్లీ తల్లి** – జాన్ వెస్లీ తల్లియైన సూసన్నా వెస్లీకి తొమ్మిది మంది కుమారులు. ఆమె ప్రతి కుమారునితో ఒక గంట సేపు ప్రార్థనలో గడిపేది. వారందరి రక్షణ కొరకు ప్రార్థించేది. ఆమె ప్రార్థన వల్లనే జాన్‌వెస్లీ గొప్ప ఉజ్జీవ ప్రసంగీకుడుగాను, ఛార్లెస్ వెస్లీ గొప్ప నాయకుడుగాను తీర్చిదిద్దబడిరి.
5. **ఆర్.ఏ.టోరీ తల్లి** – ఆర్.ఏ.టోరీ అనే భక్తుని తల్లి తన బిడ్డ దేవుని సేవకుడు అవ్వాలని ప్రార్థించేది గాని, అతడు తాను న్యాయవాది అవ్వాలని విశ్వవిద్యాలయంలో చేరెను. అయితే చివరికి అతని తల్లి ప్రార్థన వలన అతడు ఆత్మహత్య చేసుకోబోయే సమయంలో దేవునిచే సంధించబడి, రక్షించబడి గొప్ప ఉజ్జీవ ప్రసంగీకుడాయెను.

**<u>ప్రియ తల్లి చదివావు కదా!</u>** మరి వారి వలె నీవు కూడా విశ్వాసముతో ప్రార్థిస్తావా? ప్రార్థించి చూడు – తప్పక చూస్తావు అద్భుతమైన ఫలితాన్ని. నీ కుమారుడు / కుమార్తె కూడా దైవసేవకులుగా, సువార్తికులుగా, పరిచారకులుగా, ప్రవక్తలుగా ప్రభువు కొరకు ప్రత్యేక పాత్రలుగా మన ప్రభువు చేయును గాక.

ఈ మేలు నీవు మాత్రమే కాక నీతోటి తల్లులందరికీ చెప్పు. ప్రభువు నీ ద్వారా వారిని వారి బిడ్డలను కూడా దీవిస్తాడు. ఆమెన్! **– ఎడిటర్.**



# లిటిల్ నాలెడ్జ్ ఫర్ కిడ్స్

**పిల్లలు - పెద్దలు "పరలోక ప్రార్థన"లో ప్రత్యేకత అర్థం ఈ నెల తెలుసుకుందాం...**

**"ప్రభువు ప్రార్థన" లోగల 10 అంశములు**

1. "పరలోకమందున" – విశ్వాసము
2. "మా తండ్రీ" – దేవునితో గల వ్యక్తిగత సంబంధము
3. "నీ నామము పరిశుద్ధపరచబడును గాక" – ఆరాధన
4. "నీ రాజ్యము వచ్చుగాక" – నిరీక్షణ
5. "నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక" – లోబడుట
6. "మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము" – విన్నపము
7. "మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము" – కనికరము
8. "మా ఋణములు క్షమించుము" – పశ్చాత్తాపము
9. "మమ్మును శోధనలోనికి తేక దుష్టుని నుండి మమ్ము తప్పించుము" – ఆధారపడుట
10. "నీ రాజ్యము, శక్తి, మహిమ నిరంతరము నిలుచును గాక" – అంగీకారము

## గత సంచిక సమాధానములు

**1.** ఇద్దరు (సమూయేలు, యిర్మీయా).
**2.** దావీదు. **3.** యేసుక్రీస్తు.
**4.** నాయినను ఊరిలో ఒక విధవరాలి కుమారుడు మరియు యాయీరు కుమార్తె.
**5.** ఒక బాలుడు (5 రొట్టెలు, 2 చేపలు) **6.** యేసుక్రీస్తు ప్రభువు
**7.** మోషే **8.** యేసుక్రీస్తు **9.** దావీదు **10.**

## ప్రతి నెల ఒక్కో అపోస్తలుల చరిత్ర ! చదివి ఆనందించండి

# తోమా

గత సంచిక తరువాయి...



**<u>బిషప్పులను గూర్చి ఒక చిన్నమాట</u> :** "మార్ యాకూబ్ మన్నా" అను బిషప్పు ఒక రచయిత, ఇతడు రోమా దేవాలయపు బిషప్పు. **అతనిగ్రంథము "మారిఫెగియాని"** దానిలో అపోస్తలులను గూర్చి వ్రాసాడు. అపోస్తలులు దేవాలయాలను కట్టించారు. దేవాలయాలలో, పట్టణాలలో పెద్దలను నియమించారు. వీరిని **"మదర్స్ ఆఫ్ ఆల్ సిటీస్"** అనేవారు. ఆ దినాలలో అస్సీరియా రాజ్యానికి రాజధాని బబులోను, దీనిని మొదటి పట్టణము అనేవారు. దీని తరువాత చెప్పదగినవి అలెగ్జాంద్రియా, అంతియొకయ, రోమ్, కాన్‌స్టాంట్‌నోపిన్ పట్టణాలు. **అయితే రోమా రాజ్యానికి వెలుపల గల ఏకైక పట్టణము బబులోను.** అందువలన అచ్చటి మత **'పెద్ద'**, తూర్పు గురుమండలమంతటికి **'పెద్దగాను', బిషప్పుగాను పరిగణించబడేవారు.** ఇతనినే తూర్పు గురు పీఠాధిపతి అని కూడా అంటారు. ఈ తూర్పు గురు మండలము అతి ప్రాచీనమైనది. ఈ ప్రాంతపు దేవాలయములు అస్సీరియన్ చర్చి అని, నెపోలియన్ చర్చి అని, కల్దియన్ సిరియన్ చర్చి అని పిలువబడేవి. ఈ తూర్పు ప్రాంతపు దేవాలయములన్ని ప్రభువు శిష్యులకు మాత్రమే సంబంధించినవి. అందులో ఒకటి బెత్లెహేమునుండి తిరిగివచ్చి, రెపాయె ప్రాంతము అనగా ఉత్తర ఇరాన్ ప్రాంతంలో కట్టబడింది.

**<u>ఆనాటి దేవాలయ సాంప్రదాయాలు</u>**

**హిందూదేశ సిరియన్ క్రైస్తవ సాంప్రదాయాలు :** డా॥ ఎడ్జర్ గుడ్‌స్పీడ్ రచనల్లో తోమాను గూర్చి వున్నాయి. పరిచర్య కార్యక్రమాలు ఎక్కువగా హిందూదేశానికి సంబంధించినవి. వీటిని గూర్చి 3వ శతాబ్దంలో ఎక్కువగా పరిశోధించి రచించారు. **ఈ సిరియన్ ఇండియన్ దేవాలయమునకు సంబంధించి** తోమా వాక్య పరిచర్య బోధనను చేతపట్టుకొని సార్థియా ప్రదేశమును దాటుటయే గాక, అక్కడ నుండి హిందూ దేశానికి వచ్చి తన బోధనలను, కార్యక్రమములను ఈ సాంప్రదాయానికి సరిపడ వివరించాడనే విశ్వాసము వుంది.

**<u>నెపోలియన్ దేవాలయ సాంప్రదాయము :</u>**

ఇరానులో 1971లో జరిగిన ఒక క్రైస్తవ రచయితల సమావేశములోని అధికారులలో యోహాను ఇస్సాయి ఒకడు. **ఇతడు కల్దియన్ కథోలిక పుస్తక భాండాగార శిల్పి. నిర్యాణకుడు తత్వవేత్త. ఇది టెహరానులో ఉంది.** చరిత్రకారుడైన స్టీవర్ట్ క్రీ.శ.49లో థామస్ ఇండియాకు వచ్చి యేసుప్రభువు పరిచర్యను గూర్చి వ్రాసాడు. ఈ పరిచర్య ప్రయరీ అడవులలోని అగ్నివలె ఆసియా ఖండమంతయు వ్యాపించింది, అని వ్రాసాడు. దీనిని రచయితల సభలో యోహాను ఇస్సాయి చెప్పాడు.

**<u>కల్దీయ కథోలిక దేవాలయ సాంప్రదాయత</u> :**

రోమన్ కథోలిక కార్డినల్ దిస్పెరాట్ పర్షియాను గూర్చి కల్దీయను గూర్చి చెబుతూ యూదాను, తోమాను **"ప్రాథమిక అపోస్తలులు"** అన్నాడు.

**<u>మార్ థామస్ సిరియన్ చర్చి ఆఫ్ సౌత్ ఇండియా సాంప్రదాయము</u> :**

**మార్ థామస్ సిరియన్ చర్చికి ప్రధాన బిషప్పు.** జొహనాన్ మార్‌థామస్ అపోస్తలుడైన తోమా క్రీ.శ.52లో హిందూదేశ మలబారు తీరానికి వచ్చాడని వ్రాసాడు. ఈ మలబారు తీరము ఒకవైపున మహాసముద్రమును, మరొకవైపున పర్వతముల సముదాయము వుంది. ఈ రెండింటి మధ్య అనేక క్రైస్తవ దేవాలయములు కట్టబడ్డాయి. ఇక్కడి క్రైస్తవులు చాలాకాలము ఒంటరి జీవితములు గడిపారు. ఈ తూర్పు తీర దేవాలయ సాంప్రదాయ సిద్ధాంతములకు, పశ్చిమతీర దేవాలయ సాంప్రదాయాలకు సిద్ధాంత పరమైన తేడాలున్నాయి. కాని ఆ విబేధాలను తూర్పి ప్రాంతమువారు అంతగా పట్టించుకోలేదు. ఈ ప్రాంతమువారు ఏ దేశమునుండి వచ్చిన యేసుప్రభువు బోధకులను సాదరముగా ఆహ్వానించి, వారిని అనుసరించి, క్రైస్తవత్వము స్వీకరించి అనేక దేవాలయములను కట్టించుటలో సహకరించారు.

**<u>కాప్టిక్ చర్చిని గూర్చిన విశేషములు</u> :**

ఈ చర్చివారు తోమాను అంత శ్రద్ధగా పట్టించుకోకపోయినప్పటికి ఇందులోని పేరుగాంచిన చరిత్రకారుడు, **అజీజ్ యస్ అతియ థామస్‌ను గూర్చి ప్రస్తావించాడు.** దక్షిణ హిందూదేశములో కట్టబడిన దేవాలయములు ప్రాచీనమైనవి. ఇవి మలబారు తీర ప్రాంతములో అపోస్తలులచే నిర్మించబడ్డాయి. వీటిని తోమా కట్టించాడు. ఆ తరువాత ఆయన పేరుననే నిర్వహించబడుచున్నాయని వ్రాసాడు.

క్రీ॥శ॥ 154-222 లోని రచయిత "బార్‌డెసానెస్" రెండవ శతాబ్ధ చివరి భాగము లేక మూడవ శతాబ్ధ మొదటి భాగములో తోమాపై ఒక సుప్రసిద్ధ కథానికను యిలా ప్రచురించాడు.

**భారతదేశములో "గోండాపోరస్" అనే రాజు ఈ ప్రాంతమును పరిపాలించేవాడు. ఇతడు తనకొరకు ఒక మంచి రాజసౌధమును నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నాడట.** ఆనాటి సిరియా – హిందూదేశ వ్యాపార రాయబారి అయిన "అబ్బానెస్"ను పిలిచి తన కట్టడపు పనిని అప్పగించాడు. ఇతడు మంచి పనివానిని ఏర్పరచుకొనటంలో దైవికశక్తిని, ప్రేరణను కలిగినవాడై యెరూషలేము పనివారి మార్కెట్టుకు నడిపించబడ్డాడు. **అక్కడ తోమా దొరికినందున ఆయనను పురమాయించుకొని హిందూదేశానికి తిరిగి వచ్చాడు.**

... వచ్చే సంచికలో **మత్తయి** ...

ప్రభువా! నన్నెక్కడికైనా పంపుము గాని, నీ సన్నిధి నాతో రావాలి. - డేవిడ్ లివింగ్‌స్టన్




## వారి లాగే నేను ఉంటే తప్పేంటి?

15 years to 25 years Uth

ఈ లోకం ఒక అందమైన రంగుల వలయం: రంగు రంగుల లోకములో రకరకాల హంగులతో, రకరకాల ఆశలతో రంజింప జేసేదే ఈ లోకం.

ఇంత అందమైన ఈ లోకములో ఆ రంగులన్నిటిని అనుభవించేది ఎక్కువ శాతం యవ్వనులే!. మరి ఆ విలువైన యవ్వన జీవితాన్ని నీవు ఎలా ఆనందముగా లేదా సంతోషముగా గడుపుచున్నావు.

ప్రస్తుత ట్రెండ్ గురించి ఆలోచిస్తే చదువు కోసం పరుగులు తీసేది, ఉద్యోగం కోసం పరుగులు తీసేది, వ్యాపారం కోసం పరుగులు తీసేది, రాజకీయం కోసం పరుగులు తీసేది కూడా అధిక శాతం యవ్వనులే.

అదే సమయములో దొంగతనం, జూదం, త్రాగుడు, జారత్వం, హత్యలు వంటివి చేసేది కూడా యవ్వనులే. యవ్వనులలో మంచివారు ఉన్నారు, చెడ్డవారు ఉన్నారు. వారి గురించే ఈ శీర్షిక స్పెషల్.

**ఫాలోవర్స్ (Followers) :** ఒకప్పుడు యవ్వనులు చిన్న వయస్సులోనే పెళ్ళిళ్ళు చేసుకొని పిల్లలను కని వాళ్ళను పెంచుటకు కష్టపడడమే వాళ్ళ ధ్యేయముగా ఉండేది, కాని ఇప్పుడు అది కాకుండా పూర్తిగా భిన్నముగా మారిపోయింది.

నేటి యువత ఎక్కువ శాతం సినిమాలు, సీరియల్స్ చూసి డబ్బుకోసం నటించే హీరో, హీరోయిన్లను, రౌడీలను, గూండాబ్యాచ్‌లను చూసి వాళ్ళలాగే వీళ్ళు ఉండాలనుకొని, అలా ఉండుటకు ప్రయత్నిస్తున్నారు అక్కడే ప్రారంభమవుతుంది అసలు సిసలైన సమస్య.

**ఉదా :-** సినిమాలో హీరో ఏదో క్రొత్త మోడల్ డ్రెస్ వేసి, క్రొత్త మోడల్ బైక్‌పై లేదా కార్‌లో హీరోయిన్‌ని కూర్చుండబెట్టుకొని, సిగరెట్ త్రాగుతూ షికార్ చేస్తూ ఉంటాడు. అది చూసిన వీళ్ళు కూడా అలాగే వుండాలను కుంటారు. కాని అసలు విషయం గ్రహించరు. వారు అలా చేస్తున్నందుకు వాడికి, ఆమెకి డబ్బులు సంపాదిస్తారు(ఇస్తారు). కాని మనవాళ్ళేమో డబ్బులు ఖర్చుపెడతారు (వృథా చేస్తారు).

**జోక్ :-** సినిమా, సీరియల్స్‌లో సిగరెట్ కాల్చుతున్నట్లు ఫోజ్ ఇస్తే డబ్బులు, అది చూసి అలాగే కాలిస్తే, కాల్చేవాళ్ళకి జబ్బులు(క్యాన్సర్ లాంటివి) వస్తాయి. అది ఖర్చు చేయడానికి ఇంట్లో చిన్నగా దొంగతనం, ఆపై బయట దొంగతనం, ఇంకా డబ్బున్న ఫ్రెండ్స్‌పై ఆధారపడి వాళ్ళు చెప్పిందల్లా చేసి అలా ఒక్కొక్క చెడు అలవాటుకు బానిసైపోయి బంగారము లాంటి భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకొని సర్వనాశనం చేసుకొంటున్నారు.

వాడు, ఆమె ప్రేమిస్తే వాళ్ళకు నిమిషానికి కొంత డబ్బులు ఇస్తారు. నీవు ప్రేమిస్తే డబ్బులు ఖర్చు అవుతాయి. వాళ్ళు డ్రెస్ వేసు కుంటే డబ్బులు ఇస్తారు. అదే నువ్వు వేసుకోవాలనుకుంటే డబ్బులు ఖర్చు అవుతాయి. అలాగే హెయిర్ కటింగ్, మోడలింగ్ ఇంకా సిగరెట్, గుట్కా, పాన్ పరాక్, ఖైని, ఆల్కహాల్ వంటివి ఏవి అయినా డబ్బుతో కూడినవే – డబ్బు పోతేపోనీ, అనవసరముగా జబ్బులు వస్తాయి కదా! అంతేకాక వాటికి బానిసగా మారిపోయి, విలువైన జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారు. **"శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము.। విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు,। భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మనుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను.।" – గలతి॥ 5 : 19-21.**

సినిమాలో, లోకములో ఉన్న ఎవరినో మాదిరిగా తీసుకొని నాశనమై పోవడముకంటే **బైబిల్‌లో ఎంతో మంది హీరోలు** ఉన్నారు, వారిని రోల్ మోడల్‌గా తీసుకో వారి వలె నీ జీవితము ఎంతో ఆశీర్వాదముగా ఉంటుంది.


**ఉదా :-** ఈ యవ్వనస్తుడు ఎంతో భయంకరమైన దుర్మార్గుడు, చెప్పలేనంత!!... ఇతగాడు ఒక గూండా, తనతో కొంత మంది గూండాలను వెంటవేసుకొని తిని, త్రాగి అడ్డువచ్చిన వాడినల్లా నరుకుకుపోతూ, మరి ముఖ్యముగా క్రైస్తవులు కనబడితే చాలు వాళ్ళను నరికి, అలాగే గర్భిని స్త్రీలను వాళ్ళ పొట్ట కోసి ఆ పొట్టలో ఉన్న బిడ్డతో బంతి ఆట ఆడుకొని ఆ రక్తముతో కాళ్ళు కడుగుతునే భయంకరుడు. ఆయన దారిన వెళ్తుంటే ప్రజలు తలుపులు బిగించుకొని ఆయన వెళ్ళాకే బయటికి వచ్చేవారు. అలాంటి వ్యక్తిని ఒకరోజు యేసుక్రీస్తు దర్శించాడు. దానితో ఆయన తన పాత జీవితాన్ని వదిలి క్రొత్త జీవితాన్ని పొందుకొని ఆపై యేసుక్రీస్తును మాదిరిగా తీసుకొని ఆయన మార్గములోనే నడిచి అతనినే రోల్ మోడల్‌గా ఎంచు కున్నాడు. ఆపై ఏ ప్రజలనైతే హింసించాడో అదే ప్రజలకు దేవుని సువార్తనందించాడు. అంతే కాక ఈ రోజు మన చేతిలో నున్న బైబిల్ లో 14 పత్రికలను వ్రాసిన ఒక మహోన్నత వ్యక్తి. ఇంతకి ఆయనెవరో ఇప్పటికైనా తెలుసు కోగలిగావా? ఆయన పేరే క్రీస్తుపూర్వం సౌలు. క్రీస్తు నందు పౌలుగా మారాడు. దయచేసి **అపో॥ 22 అధ్యా॥** చదవండి.

మరి ఇంత చదివిన నీవు కూడా ఎంత దుర్మార్గుడవైనా, పాపివైనా నేడే నీ పాత జీవితాన్ని విడిచి క్రొత్త జీవితాన్ని ప్రారంభించు పౌలులా, ఇంకా లోకములోనే ఉంటే పూర్తిగా చెడిపోక యుంటే నేడే రక్షణ దినం, రేపు నీది కాదు – మార్పుచెంది – రక్షణపొందు. పౌలు కంటే గొప్పగా వాడుకుంటాడు ప్రభువు నిన్ను. నమ్మి చూడు – చూస్తావు దేవుని మహిమను. గాడ్ బ్లెస్ యువర్ ఫ్యూచర్. --- ooo ---


అతి త్వరలో...

ప్రారంభం


బేతేల్ బైబిల్ స్కూల్



**అర్హత :** వ్రాయగలిగి, చదవగలిగితే చాలు.
కేవలం ఆరు నెలల్లో సంపూర్ణ సువార్తికులుగా రూపుదిద్దగలము. ఆసక్తి గలవారు ముందుగా మీ పేరును నమోదు చేయించుకోగలరు.

వివరములకు : 9441249093, 7095700169.


## బైబిల్ బ్రైయిన్



### మోటారు వాహనములను కనుగొనినవారు

| పేరు | దేశము | సంవత్సరము | కనుగొనినది |
|---|---|---|---|
| డైమ్లర్ ఆఫ్ కాన్‌స్టాట్ | జర్మనీ దేశస్థుడు | క్రీ॥శ॥ 1885 | మోటారు సైకిలు |
| జార్జ్ బెర్నార్డ్ షా | ఇంగ్లాండు దేశస్థుడు | క్రీ॥శ॥ 1888 | మోటారు స్కూటరు |
| హెన్రీఫోర్డ్ | అమెరికా దేశస్థుడు | క్రీ॥శ॥ 1919 | మోటారు కారు |
| కారల్ బెంజ్ | జర్మన్ దేశస్థుడు | క్రీ॥శ॥ 1888 | పెట్రోల్ కారు |
| జేమ్స్ వాట్ | స్కాట్‌లాండ్ దేశస్థుడు | క్రీ॥శ॥ 1765 | ఆవిరి యంత్రము |
| జార్జి రిచర్డ్ ట్రివితిక్ | ఇంగ్లాండు దేశస్థుడు | క్రీ॥శ॥ 1804 | రైలు ఇంజను |
| రొడాల్ఫ్ డీసెల్ | జర్మన్ దేశస్థుడు | క్రీ॥శ॥ 1895 | డీజిల్ రైలు ఇంజిన్ |

అయితే వెలుగు దీపములతో వేగముగా పోవు ఈ వాహనముల గురించి క్రీ.పూ.700 సంవత్సరముల క్రితమే **నహూము 2:4**లో **"వీధులలో రథములు మిక్కిలి తొందరగా పోవుచున్నవి. రాజ మార్గములలో రథములు ఒకదాని మీద ఒకటి పడుచు పరుగెత్తుచున్నవి. అవి దివిటీల వలె కనబడుచున్నవి. మెరుపుల వలె పరుగెత్తుచున్నవి"** అని వ్రాయబడియున్నది. అంటే మోటారు వాహనముల గురించి 2707 సంవత్సరముల క్రితమే బైబిలులో వ్రాయబడియుండెను. నీ భవిష్యత్ కూడా నీ తల్లి గర్భమందు నిర్ణయించబడింది. తెలుసా?


ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!


## ముత్యాల సరాలు | కలిమి కన్న ప్రేమ మిన్న

కాలపరిభ్రమణంలో ప్రాపంచిక జీవిత విలువలు పరిపరి విధాల పరిణామం చెంది చిట్టచివరకు నట్టనడిబజార్న పడి వికృతంగా విలయతాండవం చేస్తున్నాయి. దైవ ప్రసాదితమైన కలిమికి కొలువు చేస్తూ దైవాన్ని విస్మరిస్తున్నాడు నేటి మానవుడు. సంపన్నులకు విలువ. సంపన్న సాంఘిక వర్గాలకు విలువ, సంపన్న దేశాలకు విలువ. పేదల పట్ల మాత్రం పేలవంగా తేలిపోయే మొసలి కన్నీటిమాటల మూటలు, లేమి గలవారిని ప్రేమగా చూస్తే కలిమి కరిగిపోతుందని భయం.

యేసుక్రీస్తు జీవించిన రోజుల్లో ధనికుడైన యువకుడొకడు ఆయన్ని అడిగాడట; స్వామీ! స్వర్గానికి వెళ్ళాలంటే చేయవలసిన సత్కార్యాలేమిటని. దైవాజ్ఞలను పాటించమన్నాడాయన. ఏ ఆజ్ఞలు? యువకుడి ప్రశ్న. అందుకు యేసు జవాబు; నరహత్య చేయరాదు. వ్యభిచరించరాదు. దొంగతనం చేయరాదు. దొంగ సాక్ష్యం చెప్పరాదు. తల్లిదండ్రులను గౌరవించాలి. నిన్ను నువ్వు ప్రేమించుకున్నంతగా ఇతరులను ప్రేమించాలి. 'ఇవన్నీ చేస్తున్నాను, ఇంకా ఏమైనా'... ప్రేమించడమంటే ఏమిటో విప్పిచెప్పాడు. నీవు పరిపూర్ణ స్థాయి సాధించాలంటే, నీకున్న ఆస్తి అమ్మి బీదలకు పంచి, నీవు నన్ను వెంబడించు", కొండలు బండలు క్రిందకు దొర్లగా, గుండెలు పిండిన రక్తస్రావం. చిన్నబుచ్చుకున్న చిన్నవాడు విచారంతో వెనుదిరిగాడు.

ఈ ఉదంతంలో యేసుక్రీస్తు బోధల సారాంశం సంపూర్ణంగా సాక్షాత్కరిస్తుంది. నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో నీ చుట్టూ ఉన్నవారిని అలా ప్రేమించు. స్వనీతిని, సంపదను కాదు, దైవాన్ని దైవాజ్ఞలను అనుసరించు. కలిమిని కాదు, దాన్ని కలిగించిన వాణ్ణి పూజించు. ఎన్నో ఇలాంటి ప్రబోధాలున్న గ్రంథం ఒకటుంది. పేరు "ప్రేమ, సంతోషం, సమాధానం" 306 పేజీలు, యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మాకు వ్రాయండి. ఆయన జీవిత చరిత్ర ప్రబోధాలు, వాటిపై వ్యాఖ్యలు ఉన్న పుస్తకాన్ని ఉచితంగా పంపిస్తాం.


ఇదీ మా అడ్రసు

నిరీక్షణ

పోస్ట్‌బాక్స్ నెం.608, సీతమ్మధార,
విశాఖపట్నం-13. ఆంధ్రప్రదేశ్.



ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# పరిశుద్ధ గ్రంథము లో ప్రత్యేక లక్షణము లు కలిగిన మనుష్యులు !

**17. శపించబడిన ప్రేమికుడు : యాకోబు :** ఇతడు రాహేలును పెండ్లాడుటకు ఏడు సం॥లు దాస్యము చేయుటకు అంగీకరించెను. **- ఆది॥ 29:18-20**

**18. మిక్కిలి భయస్తుడు : బెల్షస్సరు :** గోడపై దేవుని చేతివ్రాత చూచి మిక్కిలి భయపడి కాళ్లు గడగడ వణకినది ఈ రాజుకే. **- దానియేలు 5:6**

**19. అతి సందేహం గలవాడు : తోమా :** ఇతడు క్రీస్తు పునరుత్థానమును సందేహించి తాను రక్షకుని చూచి, ఆయన గాయములను తన చేతితో తాకితేనేగాని నమ్మనని చెప్పెను. **- యోహాను 11:16; 20:24-29**

**20. గొప్ప హింసననుభవించిన వ్యక్తి : యోబు :** ఇతడు సాతాను ద్వారా ఎదుర్కొనబడి, భార్యచే దూషింపబడి, స్నేహితులచే విమర్శింపబడి అనేక హింసలను పొందెను **- యోబు 1,2**

**21. మిక్కిలి తొందరపాటు గల వ్యక్తి : యెఫ్తా:** ఇతడు యుద్ధములో దేవుడు విజయమును చేకూర్చి, క్షేమముగా తిరిగివచ్చునప్పుడు తనను ఎదుర్కొనుటకు తన యింటి ద్వారమునుండి బయలుదేరి వచ్చునదేదో దానిని దేవునికి దహనబలి నర్పించెదనని దేవునికి మ్రొక్కుకొని చివరికి విజయము సాధించి అతనికి గల ఏకైక కుమార్తె అతనికి ఎదురురాగా, తప్పనిసరి పరిస్థితులలో ఆమెను బలి అర్పించవలసివచ్చెను. **- న్యాయా॥ 11:30**

**22. మిక్కిలి దుఃఖాక్రాంతుడు : యిర్మీయా :** పాపమునకు వ్యతిరేకముగా బోధించినందున ఇతడు తన స్వదేశప్రజల ద్వారా ఎన్నో హింసలు భరించెను. మరియు ఇతడు తనకు అత్యంత ప్రియమైన యెరూషలేము పట్టణము నాశనము గావింపబడుట తన కళ్లారా చూచి దుఃఖించెను. **- యిర్మీయా 9:1; విలాప॥ 1:12**

**హలో! నీ ప్రత్యేక లక్షణమేమిటో పరీక్షించుకొన్నావా? నీవు తెలుసుకున్నావా? ...**


## ADMISSION NOTIFICATION

### INSTITUTE OF CHRISTIAN STUDIES & RESEARCH

*Accrediated by Accredating Board of Theological Institutions.*

FF2, Soundarya Appartment, Near Swagruha Food, M.G.Road, Vijayawada - 520010, Andhra Pradesh. Cell: 9246470242, Email : davidanil09@gmail.com

**COURSES OFFERED :** C.Th./ Dip.Th./ B.Th./ M.Div./ M.Th./ Ph.D.

Media : Telugu / English

Best Material & Teaching

| Course | Eligibility | Duration | Fees |
|---|---|---|---|
| C.Th. | 10th Pass / Fail | One Year | 1200/- + (200/- Admission Fee) |
| Dip.Th. | 10th Pass / Inter Fail | 2 Years - 4 Semeters | 600/- (per Semester) + (200/- Admission Fee) |
| B.Th. | Inter Pass | 2 Years - 4 Semeters | 900/- (per Semester) + (200/- Admission Fee) |
| M.Div. | Degree Fail | 2 Years - 4 Semeters | 1200/- (per Semester) + (500/- Admission Fee) |
| M.Th. | Degree Pass | 2 Years - 4 Semeters | 1200/- (per Semester) + (500/- Admission Fee) |

**ICSR** was established in February 2005 with the vision to equip the saints for the work of His ministry (Ephesians 4:12). All the courses are offered in distance (education) mode. **ICSR** will supply notes and conduct contact calsses by spiritual, well qualified and experienced faculty to brief the subjects. Students must have to write assignments and examinations.

***Subjects Covered :*** Pentateuch, Historical Books, Poetical Books, Major Prophets, Minor Prophets, Gospels, Acts, Pauline Epistles, Non-Pauline Epistles, Revelation, Theology Proper, Bibliology, Christology, Pneumatology, Eschatology, Angelology, Hamartialogy, Soteriology, Ecclessiology, Anthropology, Religions, Evangelism, Homilitics, Church History, Pastoral Ministry, Church Administration, Biblical Councelling, Indian Christian Theology, Hebrew and Greek.

✷ Detailed course structure, syllabus and contact classes dates (depending on the course opted) will be informed to the students.

*For Details contact :* Dr. **J. David Anil Kumar** (Ph.D.), M.A.(CS)., B.D., D.M.E. Cell: 9246470242



## "రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి"

మంత్లి న్యూస్ పేపర్

"రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి" అనే
ఈ మంత్లి న్యూస్ పేపర్
మీకు నచ్చితే! నచ్చినవి - అందరికి చెప్పండి,
నచ్చకపోతే! నచ్చనివి - మాకే చెప్పండి.
ఈ పత్రిక ప్రతి నెల పోస్టు ద్వారా పొందుటకు....
క్రింది విధానములో సంప్రదించగలరు.

**ఎస్.ఎమ్.ఎస్ :** 9396235152, **ఫోన్ :** 9542786220,
**ఈ మెయిల్ :** rcf2011mnm@gmail.com,
**ఫేస్‌బుక్ :** navajeevan.kumar.1
అతి త్వరలో **వెబ్‌సైట్** ద్వారా కూడా పొందవచ్చు

ఈ పత్రికను పొందగోనువారు సంవత్సరానికి కేవలం **రూ.200/-** చెల్లిస్తే చాలు.
ఆ మనీ పేపర్ ఖర్చుకు పోగా మిగిలినది జె.సి.హోమ్‌లో అనాధ పిల్లల పోషణార్థమై ఖర్చు చేయబడుతుంది.
Online A/c : **30612852471**, S.Nageswara Rao, S.B.I., B.H.P.V. Branch, VSP.

**HEAD OFFICE :** # 8-11-23, Beside Latha Hospital, Old Gajuwaka, Visakhapatnam-26, AP.
**BRANCH OFFICE :** P.O.Box No : 1130, Malkapuram, VSP-11.



## సువార్త అందని ప్రాంతాలు చెప్పండి!

మీకు తెలిసిన లేదా మీరున్న ప్రాంతములో ఇంత వరకు సువార్త ప్రకటించబడకపోయినా లేదా సువార్త ప్రకటించాల్సిన అవసరమున్నా మాకు తెలియజేయండి చాలు. మేము టీమ్‌తో వచ్చి సువార్త ప్రకటిస్తాము.

**గమనిక :-** పత్రికలపై మీ అడ్రస్ ముద్రిస్తాము, స్థలము చెప్పండి చాలు.

**వివరములకు :- 9440930833, 8499813383.**





**సోమరితనం భిక్షాటనం యొక్క తాళపు చెవి. అది సమస్త కీడులకు మూలము. - ఛార్లెస్ స్పర్జన్**

# ప్రార్థించండి! Please PRAY! ప్లీజ్

**బేతేల్ ప్రేయర్ మందిర్ (చర్చి)**

యొక్క అవసరతలు కొరకు ప్రార్థించండి
- నూతన ఆత్మల నింపుదల
- సౌండ్ సిస్టమ్
- మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ (కీబోర్డ్, గిటార్ మొ॥)
- మేట్స్, చైర్స్, ప్రొజక్టర్ & జనరేటర్

కొరకు మీ అనుదిన వ్యక్తిగత ప్రార్థనలో జ్ఞాపకము చేసుకోగలరని మనవి.




## 70 వ వసంతం లోనికి అడుగుపెట్టిన రెవ.డా॥ సుజనమ్మ గారు 15-6-15







**విశాఖ, న్యూస్‌లింక్ :-** నా 70వ జన్మదిన సందర్భముగా దేవుడు నన్ను నా కుటుంబమును నా కుమారుడు కోడలు కుమార్తెలు అల్లుళ్లను మరియు మనవళ్ని నా 70వ సంవత్సరము వరకు కాచి కాపాడి, ఇచ్చిన ఆరోగ్యము, క్షేమము, మనశ్శాంతిని బట్టి దేవునికి వందనస్తురాలను.

ఈ సందర్భముగా మా చర్చిలో మా చర్చి మెంబర్లు ముగ్గురు మరియొక సహోదరుడు బైబిల్ కాలేజి చదువును పూర్తి చేసుకొన్నారు. వీరికి బిషప్ కె.సుధీర్ మహంతి అయ్యగారి ద్వారా 15-6-2015 ఆర్డినేషన్ ఇవ్వడమైనది. అదే దినమున బిషప్ అయ్యగారు మరియు మెర్సీ బిషప్ అమ్మగారిని దండలతో షాలువాతో సత్కరించడమైనది. వారు నన్ను కూడా పూలదండలతో సత్కరించారు.

1. దీనకుమారి 2. రమణీ 3. పరదేశి 4. వి నారాయణ బైబిల్ కాలేజి పూర్తిచేసి దేవుని సేవలో విరివిగా వాడబడాలన్నదిదేవుని ఏర్పాటు. మా చర్చిలో బైబిల్ కాలేజి మేము చదివిస్తాము. కీబోర్డ్ కూడా ఉచితముగా నేర్పిస్తాము.

రెండవ పరిచర్య; రైల్వేస్టేషన్‌లో యాచకులకు భోజన ప్యాకెట్లు అందించి పేదల ఆకలి తీర్చడం మాకు అలవాటు. మమ్మును వెంబడిస్తున్న మా చర్చి మెంబర్ దీనకుమారి అనే సహోదరి కూడా ఒక మాసం భోజన ప్యాకెట్లు స్పాన్సర్ చేసి సహకరించింది. మాకు వీలుగా ఉన్నప్పుడెల్లా ఈ కార్యక్రమము చేస్తాము. మాకు ఇటువంటి కార్యక్రమాలు చేయుటకు సమయమిచ్చిన మన దేవునికి స్తోత్రము కలుగును గాక.

మా ఆయుష్కాలము డెబ్బది సంవత్సరములు అధిక బలమున్నయెడల ఎనుబది సంవత్సరము లగును అయినను వాటి వైభవము ఆయాసమే దుఃఖమే **- కీర్తన 90:10.**

రెవ.డా॥ సుజనమ్మ గారు 70వ వసంతము లోనికి అడుగుపెట్టినా ఇకనైనా విశ్రాంతి తీసుకుందాం అనే ఆలోచన కాక ఇంకా దేవుని కొరకు ఏదో ఒకటి చేయాలనే తపనతో 70 వచ్చినా 30 లాగే ఫీలవుతున్నారు. వయస్సులో ఉన్నవారు విశ్రాంతి తీసుకుంటుంటే, వయస్సు పైబడుతున్న ఇలాంటి వారు ఇంకా సేవలో కొనసాగాలనుకుంటున్నారు. వయసున్న వారు వీరిని చూసైనా సిగ్గుపడి ఇప్పుడైనా పురిగొల్పబడి సేవలో కొనసాగి నశించిపోతున్న ఆత్మలను సంపాదిస్తే సేవ విస్తరిస్తుంది, ఆత్మలు రక్షించబడతాయి. నిన్నే నీది - నేడు కూడా పూర్తిగా కాదు నీది - రేపు నీది అనడానికి అవకాశము లేదు. దినములు చెడ్డవి గనుక సమయమును పోనియ్యక సద్వినియోగపరచుకో!.

**వందనాలతో**
కుమారుడు : పి.కిషోర్ కుమార్,
కోడలు : పి.సిల్వీనా
మరియు కుటుంబసభ్యులు

**లివ్ ఇన్ జీసస్ చర్చి**
గుడువాడ గురునాధరావు కోలని,
శ్రీనగర్, గాజువాక-26.
సెల్ : 9603665242

## ఘనంగా కృతజ్ఞత కూడిక

**గాజువాక, న్యూస్‌లింక్ :-** గాజువాక రాజ్ సౌండ్స్ దేవిడ్ రాజు, UPEWA వైస్ ప్రెసిడెంట్ గారు (గాస్పల్ సింగర్) అందరికి సుపరిచితులే. **"ప్రియుడా నీ ఆత్మ వర్థిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్థిల్లుచూ..."** అనే వాక్యప్రకారము ప్రభువు వీరిని దినాదినాభివృద్ధిలోనికి హెచ్చింపజేయు చున్న రీతిని బట్టి ప్రభువు మహిమ నొందుచున్నారు, అనేకులు పురిగొల్పబడు చున్నారు. ఈ మధ్య వీరి కుటుంబములో దేవుడు చేసిన మేలులను బట్టి అనగా తన కుమారుడు అనారోగ్య పరిస్థితులలో ఉన్నప్పుడు పాస్టర్ ఎఫ్రాయిమ్ గారు నిర్వహించిన మీటింగ్స్‌లో ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసిన గుంటూరు సాధు యోహాను గారు తమ కుమారుడైన సాల్మన్ రాజును పరామర్శించి ప్రార్థన చేసారు. అలాగే కొంతమంది స్థానిక కాపరులు కూడా ప్రత్యేక ప్రార్థనలు చేసారు. వారి ప్రార్థనలను బట్టి ప్రభువైన యేసుక్రీస్తు సాల్మన్ రాజును స్వస్థపరిచారు. ఆలాగే హాస్పిటల్ లో సాల్మన్ రాజు వైద్యాన్ని పొందుచున్న 4వ రోజు రాత్రి తన వాహనము బజాజ్ 220సిసి దొంగిలించ బడింది. ఈ విషయమై ప్రభువుకు ప్రార్థన చేయగా, నా కుమారుని స్వస్థపరచడం మాత్రమే గాక తన వాహనమును కూడా రప్పించి యున్నారు. దేవుడు చేసిన మేలులను బట్టి సంఘములో కొందరికే కాకుండా అన్యజనులలో సువార్త ప్రకటించుడి అన్న రీతిగా అన్యజనులు కూడా ఈ సాక్ష్యాన్ని విని దేవుడు చేసిన మేలులను తెలుసుకొని కొన్ని ఆత్మలైనా రక్షించబడతాయనే ఉద్దేశ్యంతో కణితి మెయిన్ రోడ్డులో ఈ కృతజ్ఞత కూడిక నిర్వహించడమైనది. ఈ యొక్క కూడికను దేవుడు వాతావరణము, కరెంట్ మరియు ఏ ఇతర ఇబ్బంది లేకుండా దేవుడు ఘనంగా జరిపించారు. ఈ యొక్క కూడికకు ముఖ్య ప్రసంగీకులుగా సాధు యోహాను గారు ప్రసంగించారు. స్థానిక సంఘ కాపరి సీయోను ప్రార్థనా మందిరం (FIGC) విశ్వాసులు మరియు UPE వెల్ఫేర్ అసోసియేషన్ కాపరులు విశ్వాసులు పాల్గొనిరి.

ఈ యొక్క కార్యక్రమానికి క్వయిర్ నడిపించిన మోహన్ & టైటస్, దివ్యజ్యోతి గార్కి ధన్యవాదాలు.

మాతో సహకరించిన UPE అసోసియేషన్ సభ్యులందరికి కుటుంబము తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

--- ooo ---



వర్తమానమందిస్తున్న
పాస్టర్ **సాధు యోహాను** గారు



వోట్ ఆఫ్ థ్యాంక్స్ చెప్పుచున్న
**రాజ్ సౌండ్స్**
**దేవిడ్ రాజు** గారు
(గాస్పల్ సింగర్)
UPEWA
వైస్ ప్రెసిడెంట్

**అసలే జీవిత ప్రమాణం తక్కువ, వృధా కాలయాపనతో దానిని మరింత తగ్గించుకుంటారు.**

RNI -AP TEL/2013/48347





# సంఘమునకు ఉండవలసిన ముఖ్య లక్షణములు

ప్రభువు నందు అత్యంత శ్రేష్టమైన దేవుని సేవను జరిగిస్తూ సంఘాలను కడుతూ నశించిపోతున్న ఆత్మలను రక్షణలోనికి నడిపిస్తూ, దేవుని రాజ్య వ్యాప్తిని సిద్ధపరుస్తున్న గౌరవనీయులైన సేవకులకు ప్రేమతో వ్రాయునది. అయ్యా!, ఎంతో కష్టపడి సిద్ధపరుస్తున్న మీ సంఘంలో ఆది అపోస్తులు మనకు ముందుగా ఉంచిన సంఘముల వలె ఉన్నవో లేదో చూసుకోగలిగితే మంచిది. అందుకే ఈ సంచిక నుంచి ఈ ప్రత్యేకత.

1. ఏక మనస్కులైయుండిరి. - అపో.కా॥ 2:46
2. సేవకులను నియమించిరి. - అపో.కా॥ 6:1-7
3. బాప్తీస్మములు ఇచ్చుచు రొట్టె విరుచుటను అవలంబించిరి. - అపో.కా॥ 2:41,46
4. నిజ విశ్వాసము కొరకు పోరాడిరి. - అపో.కా॥ 15:1-21
5. యూదులతో సమాధానపడిరి. - అపో.కా॥ 21:18-25
6. యేసుతో కూడా ఉండిరి. - అపో.కా॥ 4:13; 6:15
7. ప్రతి ఆవకాశమును సద్వినియోగము చేసుకొనిరి. - అపో.కా॥ 3:12; అపో.కా॥ 5:42; 4:33
8. దేవుని ద్వారా నీతిమంతులైయుండిరి. - అపో.కా॥ 5:1-11; అపో.కా॥ 8:18-24
9. కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. - అపో.కా॥ 2:44,45; అపో.కా॥ 4:32-35
10. పరిశుద్ధాత్మచే నడిపింపబడిరి. - అపో.కా॥ 2:1-18; 4:31;
11. సంఘము దినదినము అభివృద్ధినొందెను. - అపో.కా॥ 2:47; 4:4; అపో.కా॥ 5:14;12:24
12. అనేక మహత్కార్యములు, సూచకక్రియలు అపొస్తలుల ద్వారా జరిగినవి. - అపో.కా॥ 2:43; అపో.కా॥ 5:12-16
13. ప్రార్థన చేయుటయందు ఎడతెగకయుండిరి. - అపో.కా॥ 2:42; 3:1; అపో.కా॥ 4:24; 12:5-17
14. దేవుని వాక్యమును బోధించిరి. - అపో.కా॥ 2:16-36; 3:13-26; 7:1-53;
15. సువార్తికులను పంపిరి. - అపో.కా॥ 8:5,14; 11:22; 13:1-3; 15:22,27
16. హింసలు, శ్రమలు అనుభవించిరి. - అపో.కా॥ 4:1-3; 4:14-21; 5:17-41; 7:54-60; 8:1-3;
17. రక్షణ పొందుటకు "సున్నతి" పొందవలెనని యూదయనుండి వచ్చిన కొందరు బోధించినప్పుడు అపొస్తలుల, పెద్దల, సహోదరుల సమావేశము ఈ సంఘములో జరిగినది. - అపో.కా॥ 15
18. పెంతెకొస్తు పండుగ దినమున ఇంచుమించు 3120 మందితో మారు సహోదరుడైన యాకోబు బోధకునిగా పనిచేసెను. అపో॥2:41 ప్రారంభమైన (2:47) ఈ సంఘమునకు ప్రభువైన యేసుక్రీస్తు - అపో.కా॥ 2:41,47; అపో.కా॥ 15:13

**ఒక్కొక్క నెల ఒక్కొక్క సంఘము కొరకు తెలుసుకొండి.**

బలహీనపడుతున్న, అబద్ధబోధలకు అమ్ముడైపోతున్న సంఘాల కొరకు, కాపరుల కొరకు మీ అనుదిన ప్రార్థనలో దయతో జ్ఞాపకము చేసుకోగలరు.

సంఘ క్షేమాభివృద్ధిని గూర్చి మరియు ఆత్మాభివృద్ధిని గూర్చి వాక్యానుసారమైన ఆర్టికల్స్ మీరు వ్రాయగలిగితే వాటిని RCF నందు ప్రచురిస్తాము.

**మరో సంఘ పరిచయంతో వచ్చే సంచికలో...**


Bethel PRAYER TOWER
24hrs PRAYER NETWORK
పరిస్థితులను మార్చేది - అసాధ్యములను సుసాధ్యపరిచేది
ఎంతటికష్టమునైనా తీర్చగలిగేది - ఒకే ఒక్కటి - అదే ప్రార్థన

ప్రపంచములో అనేకమంది అనేరకాల సమస్యలతో సతమతమౌతూ పలు కుటుంబాలు సైతము కూల్చబడి, నాశనానికి దారితీస్తు నరకపు పొలిమేరల అంచులపై వ్రేలాడుచున్న వారిని ఆ స్థితి నుంచి తప్పించి, పరలోకపు అంచులకు చేర్చబడే మార్గములోనికి, అలాగే భూమిపై నిత్య సంతోషానందాలతో జీవించే వారిగా తీర్చిదిద్దుటకు చేయుచున్న ప్రయత్నమే మా ఈ 24hrs PRAYER NETWORK.

ఈ NETWORK పని చేసే విధానము : పలు ప్రాంతాలలో గల మా ప్రార్థనా వీరులు దినమునకు గల 24 గం॥ల సమయములో కొందరు 1 గం॥, కొందరు 2 గం॥లు, ఇలా వారున్న స్థలాల నుంచే ప్రతిదినం మానక ప్రార్థిస్తున్నారు. మీ ప్రార్థనా అవసరతలు ఏవైనా గాని మాకందించినచో వాటిని మా ప్రార్థనావీరులకు అందజేస్తాము ఆపై వారు మానక ప్రార్థిస్తారు, తద్వారా మీరున్నసమస్యల నుంచి శీఘ్రముగా సంపూర్ణ విడుదల పొంది సంతోషానందాలతో జీవించగలరు.

ఈ నెట్‌వర్క్ లో మీరు కూడా చేరి ప్రార్థనా వీరులుగా మారి అనేకుల సమస్యల కొరకు ప్రార్థించే సువర్ణావకాశాన్ని సద్వినియోగపరచుకోవచ్చు.

గమనిక : మీరున్న స్థలముల నుండియే ప్రార్థించవచ్చు. మీ ప్రార్థనా అవసరతలను ఎస్.ఎమ్.ఎస్/ఫోన్/ఈ-మెయిల్ లేదా స్వయాన సంప్రదించవచ్చు.
మా వివరములు : 8500094232, 9966613932. E-mail : bethelprayerwarriors@gmail.com



తండ్రియైన దేవునియెదుట పవిత్రమును, నిష్కళంకమునైన భక్తి యేదనగా, దిక్కులేని పిల్లలను, ... వారి ఇబ్బందులలో పరామర్శించుట... - యాకోబు 1:27

JESUS COMFORT HOME

మా ప్రియమైన స్పాన్సర్స్ అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

అవసరతలు : ఒక బాబు, ఒక పాపకు లేదా కొందరికైనా ఒక నెల లేదా ఒక టెర్మ్ ఫీజును చెల్లించువచ్చు.

పిల్లల నిత్య అవసరములు : రైస్, ఆయిల్, పప్పులు, కూరగాయలు, గ్రుడ్లు, చికెన్, స్నాక్స్ మొ॥

గమనిక : మీరందించే సహాయం ధన రూపేణా కాక వస్తు రూపాన ఇస్తే మంచిది. మీకిష్టమైన ఏ వస్తువులైనా సరే మీరే స్వయంగా మీ చేతుల మీదుగానే అందించవచ్చు. దయతో ప్రార్థించండి! వీలైతే సహకరించండి!!



ఆశ్రమములోని దేవుని పిల్లలు
(వీరికి మనమంతా ఉండగా వీరెలా అనాధలవుతారు)

S. Nageswara Rao, A/c. No: 3061 2852 471,
S.B.I, B.H.P.V Branch, Visakhapatnam.

జీసస్ కంఫర్ట్ హోమ్ అడ్రస్ : మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, ఎ.కె.సి కాలని, మల్కాపురం. 9396235152 9542786220


ఈ లోకములో క్రైస్తవుడు జీవించుచున్నది అసాధ్యములైన అనేక కార్యములు కూడా సుసాధ్యములు చేసి నిరూపించుటకే. - జాన్ వెస్లీ

*Printed, Published, Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital , Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Ph : 9396235152.*